క్లుప్తంగా

సీఎం రేవంత్ రెడ్డికి పటేల్ రమేష్ రెడ్డి శుభాకాంక్షలు



సీఎం రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న పటేల్ రమేష్‌రెడ్డి

భానుపురి : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి మంగళవారం హైదరాబాద్‌లో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎంను శాలువాతో సన్మానించారు.

ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని వినతి



మద్దిరాలలో తహసీల్దార్ అమీన్‌సింగ్‌కు వినతిపత్రం అందజేస్తున్న యతిరాజరావు

మద్దిరాల : మండల కేంద్రంలో ఆక్రమణకు గురైన 377 సర్వే నంబర్ బంచరాయి భూమి స్వాధీనం చేసుకోవాలని మద్దిరాల మాజీ సర్పంచ్ వడ్డాణం యతిరాజరావు మంగళవారం తహసీల్దార్ అమీన్‌సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో భూతం చలం, లింగయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

దాడులకు పాల్పడటం సరికాదు

అర్వపల్లి : మండలంలోని బీఆర్‌ఎస్ శ్రేణులపై కాంగ్రెస్ నాయకులు వరుస దాడులకు పాల్పడటం తగదని జాజిరెడ్డిగూడెం జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ అన్నారు. కోమటిపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకుల దాడిలో గాయపడి సూర్యాపేట జిల్లా జనరల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బీఆర్‌ఎస్ కార్యకర్తలు నున్న మహేష్, నున్న శ్రవణ్, వీరమ్మలను మంగళవారం పరామర్శించి మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మండలంలోని కాసర్లపహాడ్‌లో బీఆర్‌ఎస్ నాయకుడు మెండె సురేష్‌పై దాడి చేసి పదిరోజులు గడవక ముందే తాజాగా కోమటిపల్లిలో దాడులు చేశారని చెప్పారు. దాడులకు స్వస్తి పలికి అభివృద్ధి కోసం పాటుపడాలని కోరారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ నాయకులు ఉన్నారు.

వెండి గిన్నె బహూకరణ



వెండి గిన్నెను బహూకరిస్తున్న దాతలు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి ఆలయానికి గ్రామానికి చెందిన దాత బొబ్బిలి అవిలయ్య–జానకమ్మ దంపతులు మంగళవారం రూ.20 వేల విలువ చేసే వెండి గిన్నెను బహూకరించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు అర్వపల్లి రాంబాబుఅయ్యంగార్, పవన్‌కుమార్, భక్తమండలి సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మజీద్ కమిటీ అధ్యక్షుడిగా అజీజొద్దీన్



అర్వపల్లి : మండల పరిధిలోని కుంచమర్తి గ్రామ మజీద్ కమిటీ అధ్యక్షుడిగా గ్రామానికి చెందిన మహమ్మద్ అజీజొద్దీన్ ఎన్నికయ్యారు. మంగళవారం గ్రామంలోని ముస్లింలు మజీద్‌లో సమావేశమై అధ్యక్షుడిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అజీజొద్దీన్ మాట్లాడుతూ ముస్లింల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జానిపాష, అమీనోద్దీన్, లతీఫ్‌పాష, ఇమ్రాన్, పాష, గౌసుద్దీన్, రజాక్, బాబుమియా, జమీర్, మదార్, బాబా తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర అధికార ప్రతినిధిగా చామకూరి నర్సయ్య



అర్వపల్లి : ఇండియా సంయుక్త రాష్ట్రాల కమ్యూనిస్టు పార్టీ (రెవల్యూషన్ ఆఫ్ మారోజు) రాష్ట్ర అధికార ప్రతినిధిగా జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన చామకూరి నర్సయ్య ఎన్నికయ్యారు. మంగళవారం హైదరాబాద్‌లో జరిగిన సీపీయూఎస్‌ఐ (ఆర్‌ఎం) రాష్ట్ర కమిటీ సమావేశంలో నర్సయ్యను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

రికార్డులు పరిశీలన

కోదాడరూరల్ : కూచిపూడితండా ప్రాథమికోన్నత పాఠశాలను ఎంఈఓ సలీం షరీఫ్ మంగళవారం సందర్శించారు. ఎఫ్‌ఎల్‌ఎన్ కార్యక్రమ రికార్డులు పరిశీలించారు. మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని పరిశీలించారు. ఆయన వెంట ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌తోనే పేదలకు సంక్షేమ పథకాలు

- మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి
- కొనసాగుతున్న గ్రామసభలు



సూర్యాపేటలోని 8వ వార్డులో దరఖాస్తులను పరిశీలిస్తున్న దామోదర్‌రెడ్డి



తిరుమలగిరి : వెలిశాలలో దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

పెన్‌పహాడ్ : కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పేదలకు సంక్షేమ పథకాల అమలు సాధ్యమని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పొట్లపహాడ్ గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా అధికారులతో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇప్పటికే రెండు గ్యారంటీ పథకాలు అమలు చేస్తున్నామని, మిగతా పథకాల అమలు కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు. దరఖాస్తుల స్వీకరణ కేంద్రం వద్ద ప్రజలు ఇబ్బందులు పడకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కొప్పుల వేణారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు తూముల సురేష్‌రావు, మాజీ జెడ్పీటీసీ రామినేని పుష్పావతి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసమే..

ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం ప్రజాపాలన గ్రామసభలను నిర్వహిస్తోందని ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్, తహసీల్దార్ మహేందర్‌రెడ్డి కోరారు. మంగళవారం మండల కేంద్రంతో పాటు దుబ్బతండా, అనంతారం, పొట్లపహాడ్ గ్రామాల్లో జరిగిన ప్రజాపాలన గ్రామసభలో వారు పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసేందుకు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రమేష్, సర్పంచ్‌లు తూముల శ్వేత సురేష్‌రావు, బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, రామినేని పుష్పావతి, ఏఓ కృష్ణసందీప్, ఎస్‌ఐ వెంకన్నగౌడ్, ఎంపీఓ నరేష్, ఆర్‌ఐ స్వప్న, ఏపీఎం అజయ్‌నాయక్, ఏపీఓ రవి, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్) : గ్యారంటీ పథకాలకు అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలని మాజీ మంత్రి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఏపూరు గ్రామంలో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని పరిశీలించి మాట్లాడారు. అనంతరం ఏపూరు గ్రామ మాజీ సర్పంచ్ తొండల చంద్రయ్యను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, రాష్ట్ర నాయకుడు కొప్పుల వేణారెడ్డి, దామిడి రమేష్‌రెడ్డి, కందాళ వెంకటరెడ్డి, కాకి కృపాకర్‌రెడ్డి, దామిడి రాజు, బుడిగ లింగయ్య, బాబా, షరీఫ్, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : అర్హులైన ప్రతి ఒక్కరూ అభయహస్తం కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా బీసీ సంక్షేమ అధికారి మాధవరెడ్డి కోరారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా మంగళవారం మామిడాల, వెలిశాల గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు ఆకుల వీరయ్య, బెడిదె కరుణాకర్, తహసీల్దార్ రమణారెడ్డి, ఎంపీడీఓ ఉమేష్‌చారి, మండల పంచాయతీ అధికారి మారయ్య, వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, అబ్బాస్, ఏపీఓ సైదయ్య పాల్గొన్నారు.



అర్వపల్లి గ్రామసభలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎంపీపీ రేణుక, జెడ్పీటీసీ వీరప్రసాద్

ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలి

అర్వపల్లి : ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల పథకానికి ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ కోరారు. మంగళవారం అర్వపల్లిలో ప్రజాపాలన గ్రామసభను నిర్వహించారు. అలాగే కోమటిపల్లిలో కూడా గ్రామసభ జరిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ కిరణ్‌కుమార్, మండల ప్రత్యేక అధికారి రామారావు నాయక్, తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు, ఎంపీఓ సందీప్‌కుమార్, ఏఓ శశిధర్‌రెడ్డి, సర్పంచ్‌లు బైరబోయిన సునీతరామలింగయ్య, జాల నర్సయ్య, ఎంపీటీసీ కనుకు పద్మశ్రీనివాస్, కార్యదర్శులు మాగి నాగయ్య, ఫర్హానా, ఉపసర్పంచ్ ప్రభాకర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నాగారం : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ కూరం మణివెంకన్న అన్నారు. మంగళవారం మామిడిపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బ్రహ్మయ్య, పీఆర్ డీఈఈ కొండయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ చందన, సర్పంచ్ బిళ్ల పుష్ప మాలసత్తిరెడ్డి, ఎంపీఓ ధార శ్రీనివాస్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అనురాధ, ఏఈఓ సాయిరాజ్, నాయకులు పుల్లయ్య, శ్రీను, లింగస్వామి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



మద్దిరాలలో దరఖాస్తులు స్వీకరిస్తున్న స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్

తుంగతుర్తి : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ యాదగిరి రెడ్డి అన్నారు. మంగళవారం సంగెం, అన్నారం, గొట్టిపర్తి గ్రామాల్లో జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ భీమ్ సింగ్, ఏడీఏ జగ్గు నాయక్, ఆర్‌ఐ రవీందర్ రెడ్డి, మహమ్మద్ అలీ, సర్పంచ్‌లు సుశీల, అనోక్, వెంకన్న, ఎంపీటీసీలు ఎలేజర్ వంటల కృష్ణ, కేతిరెడ్డి, లతా రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : అర్హులైన ప్రతి ఒక్కరూ అభయహస్తం పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ముకుందాపురంలో జరిగిన ప్రజాపాలన కార్యక్రమాల్లో ఆయన పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అమీన్‌సింగ్, ఎంపీడీఓ సరోజ, సర్పంచ్‌లు ఇంతియాజ్‌ఖాతూన్ రజాక్, అక్కిరెడ్డి జ్యోతి ఉపేందర్‌రెడ్డి, ఎంపీటీసీ మార్త అనిత కృష్ణమూర్తి, ఆయాశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



చివ్వెంల : ఐలాపురంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

చివ్వెంల : ప్రజా పాలనన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల తహసీల్దార్ రంగారావు, ఎంపీడీఓ లక్ష్మి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని జి.తిరుమలగిరి, గుంజలూరు. ఐలాపురం, గాయంవారిగూడెం గ్రామాల్లో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బుచ్చమ్మ, డిప్యూటీ తహసీల్దార్ ఝాన్సీ, పీఆర్ ఏఈ లింగానాయక్, ఏఈ సాయి తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందిస్తున్న ఆరు గ్యారంటీలకు దరఖాస్తు చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారులు సుధాకర్‌రెడ్డి, హరికిషన్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని లింగంపల్లి, యడవెల్లి గ్రామాల్లో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారుల నుంచి 1604 దరఖాస్తులను స్వీకరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎం. శ్రీనివాసరావు, ఎంపీడీఓ ఇందిర, ఆయా గ్రామాల సర్పంచ్‌లు గోరుగంటి ఉషారాంకిషన్‌రావు, కొచ్చెర్ల బాబు, ఎంపీటీసీలు మున్నా లక్ష్మి, ఏర్పుల నరేష్, అధికారులు పాల్గొన్నారు.



పెన్‌పహాడ్‌లో ప్రజాపాలన గ్రామసభలో మాట్లాడుతున్న సర్పంచ్ శ్వేతసురేష్‌రావు



నాగారం : మామిడిపల్లిలో మాట్లాడుతున్న ఎంపీపీ కూరం మణి



తుంగతుర్తి : ప్రజా పాలన కార్యక్రమంలో మాట్లాడుతున్న తహసీల్దార్ యాదగిరి రెడ్డి



నూతనకల్ : లింగంపల్లిలో మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి సుధాకర్‌రెడ్డి

గడువు పొడిగించాలి

దురాజ్‌పల్లి : ప్రజాపాలన దరఖాస్తు గడువును పొడిగించాలని సీపీఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు కోరారు. మంగళవారం స్థానిక సీపీఐ కార్యాలయం ధర్మ భిక్షం భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పథకాలకు దరఖాస్తు చేసుకునే ఫారంలో నేటికీ ప్రజల్లో సందిగ్ధత నెలకొని ఉందన్నారు. దరఖాస్తు ఫారం ఎన్నో అనుమానాలకు తావిస్తోందని, వాటిని నాయకులు సైతం నివృత్తి చేయలేకపోతున్నారని అన్నారు. రేషన్ కార్డు లేని వారు ఎలా దరఖాస్తు చేసుకోవాలో నేటికీ చెప్పలేదని తెలిపారు. అలాగే కౌలు రైతులు, భూ యాజమాన్య రైతులు రైతు భరోసాకు ఏ విధంగా దరఖాస్తు చేసుకోవాలో స్పష్టత లేదన్నారు. ఈ విషయాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకొని దరఖాస్తుల గడువు తేదీని పొడిగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో నాయకులు నిమ్మల ప్రభాకర్, పెంద్ర కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

క్రషర్ నిర్వహణను అడ్డుకోవాలని వినతి

ఆత్మకూర్ (ఎస్) : ఆత్మకూరు పెద్దగుట్టపై నిబంధనలకు విరుద్ధంగా బ్లాస్టింగ్ నిర్వహిస్తున్న క్రషర్ ప్లాంట్‌ను శాశ్వతంగా మూసివేయించేలా చర్యలు తీసుకోవాలని అఖిలపక్ష నాయకులు, బాధిత రైతులు, నివాస గృహాల యజమానులు మంగళవారం సూర్యాపేటలో మాజీ మంత్రి, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు రాంరెడ్డి దామోదర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణారెడ్డి, ఆత్మకూర్ (ఎస్) సర్పంచ్ తంగెళ్ల వీరారెడ్డి, అఖిలపక్ష నాయకులు కాకి కృపాకర్‌రెడ్డి, తంగెళ్ల పెదవీరారెడ్డి, తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, కొణతం ప్రతాప్‌రెడ్డి, బీరవెల్లి వెంకట్ రెడ్డి, పోరెండ్ల దశరథ, గుణగంటి శ్రీను, గఫార్, చందా కృష్ణమూర్తి, గుండ్ల కృష్ణ, పందిరి రాంగోపాల్‌రెడ్డి, బాధిత రైతులు పందిరి మాధవరెడ్డి, గిలకత్తుల యల్లయ్య, విసవరం రాంరెడ్డి, విసవరం వెంకటనర్సింహా రెడ్డి, పందిరి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ధనుర్మాస పూజలు



ఆలయంలో కుంకుమార్చన చేస్తున్న మహిళలు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో ధనుర్మాసోత్సవాలు కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా 17వ రోజు మంగళవారం విశేష పూజలు జరిపారు. కుంకుమార్చన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోదాదేవి అమ్మవారికి మంగళహారతులతో ప్రత్యేక పూజలు చేశారు. అలాగే నక్షత్ర నీరాజనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు అర్వపల్లి రాంబాబుఅయ్యంగార్, పవన్‌కుమార్, భక్తులు పాల్గొన్నారు.

అయోధ్య రాముడి అక్షింతలు పంపిణీ

ఆత్మకూర్ (ఎస్) : అయోధ్యలో ఈ నెల 22న రామాలయం ప్రారంభం సందర్భంగా అందించిన అక్షింతలను మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక శ్రీ లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయ కమిటీ సభ్యులు ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈనెల 22న ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలో ఈ అక్షింతలకు పూజలు చేసి శిరస్సుపై చల్లుకోవాలన్నారు. సాయంత్రం ఇంటి సింహద్వారం ఎదుట దీపాలు వెలిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చందా కృష్ణమూర్తి, సోమిరెడ్డి సందీప్‌రెడ్డి, ఉప్పుల రవి, బొడ్డు మల్సూర్, చల్లా వెంకట్‌రెడ్డి భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



అక్షింతల ఊరేగింపు నిర్వహిస్తున్న భక్తులు

వీఆర్‌ఏల హర్షం

అర్వపల్లి : వీఆర్‌ఏలకు ఉద్యోగ ఐడీ కార్డులు, వేతనాల చెల్లింపు ప్రక్రియపై సీఎం రేవంత్‌రెడ్డి భరోసా ఇవ్వడం పట్ల తెలంగాణ వీఆర్‌ఏల హక్కుల సాధన సమితి రాష్ట్ర కో చైర్మన్ దాసరి వీరన్న హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం విలేకరులతో మాట్లాడారు. వీఆర్‌ఏల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన రెవెన్యూ ఎంప్లాయిస్ యూనియన్ చైర్మన్ లచ్చిరెడ్డి, తహసీల్దార్ల అసోసియేషన్ అధ్యక్షుడు రాములు, నాయకులు రమేష్, చాహన్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో స్వామి, చరణ్‌రాజ్, నర్సింహ, బాలస్వామి, వీరయ్య పాల్గొన్నారు.

గ్రామసభలకు అనూహ్య స్పందన

- ఇప్పటికే జాజిరెడ్డిగూడెం మండలంలో 2,880 దరఖాస్తులు
- ఎక్కువగా రేషన్‌కార్డుల కోసం దరఖాస్తులు చేస్తున్న లబ్ధిదారులు

అర్వపల్లి : ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా అభయహస్తం (ఆరు గ్యారంటీలు) పథకాలకు దరఖాస్తు చేసుకోవడానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తోంది. గత నెల 28న ప్రజాపాలన గ్రామసభలను ప్రారంభించారు. జాజిరెడ్డిగూడెం మండలంలో 17 గ్రామ పంచాయతీలుండగా ఇప్పటి వరకు 9 గ్రామపంచాయతీల్లో గ్రామ సభలను ప్రారంభించారు. ఆయా గ్రామాల్లో స్త్రీ, పురుషులకు వేర్వేరుగా కౌంటర్లను ఏర్పాటు చేసి దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. అయితే వంద కుటుంబాలకు ఒక కౌంటర్ చొప్పున ఆయా గ్రామాల్లో కుటుంబాల సంఖ్యను బట్టి కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నారు. కౌంటర్ల వద్ద తోపులాట జరగకుండా ప్రత్యేకంగా బారికేడ్లను ఏర్పాటు చేశారు. ఆయా గ్రామాల్లో గ్రామ సభలకు ముందుగానే దరఖాస్తు ఫారాలను ఇంటింటికీ పంపిణీ చేస్తున్నారు. కాగా దరఖాస్తు ఫారాలు నింపటానికి వలంటీర్లు, వివిధ శాఖల సిబ్బందిని కేటాయించారు.



జాజిరెడ్డిగూడెంలో దరఖాస్తులు ఇచ్చి రశీదులు తీసుకుంటున్న గ్రామస్తులు

9 గ్రామాల్లో మొదలైన ప్రజాపాలన..

మండలంలోని జాజిరెడ్డిగూడెం, కాసర్లపహాడ్, కుంచమర్తి, లోయపల్లి, నాన్యతండా, ఉయ్యాలవాడ, వేల్పుచెర్ల, అర్వపల్లి, కోమటిపల్లి గ్రామాల్లో గ్రామ సభలను ప్రారంభించి దరఖాస్తుల స్వీకరణ చేపట్టారు. ఆయా గ్రామాల్లో ఇప్పటికే 2,880 దరఖాస్తులు వచ్చాయి. మిగిలిన గ్రామాల్లో సభలు మొదలు కావాల్సి ఉంది. ప్రస్తుతం సభలు జరుగుతున్న గ్రామాల్లో భారీగానే దరఖాస్తులు వస్తున్నాయి. లబ్ధిదారులు ఎక్కువగా రేషన్‌కార్డుల కోసం దరఖాస్తు చేస్తున్నారు.

రేషన్‌కార్డు కోసం దరఖాస్తు చేశా



మా కూతురు షీబా 10వ తరగతి చదువుతోంది. ఇంతవరకు మా రేషన్‌కార్డులో పేరు నమోదు కాలేదు. కార్డులో పేరు లేక ఎన్నో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రేషన్ కార్డులో పేరు చేర్పించటానికి ప్రజాపాలనలో దరఖాస్తు చేశా.

– దడిపల్లి వెంకట్, జాజిరెడ్డిగూడెం

ఇబ్బందులు లేకుండా చేశాం



ప్రజాపాలన గ్రామసభల సందర్భంగా దరఖాస్తుదారులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ఏర్పాట్లు చేశాం. ఆరు గ్యారంటీ పథకాలకు ఒకే దరఖాస్తు చేసుకోవాలి. రేషన్‌కార్డు కోసమైతే తెల్లపేపర్‌పై రాసి ఇస్తే సరిపోతుంది. దరఖాస్తుతో పాటు రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు జీరాక్స్ ప్రతులను జతచేయాలి.

– సందీప్‌కుమార్, ఎంపీఓ

నూతన సంవత్సర క్యాలెండర్, డైరీల ఆవిష్కరణ



భానుపురి : క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు



ఆత్మకూర్ (ఎస్) : డైరీ, క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్, ఎస్‌ఐ



అర్వపల్లి : రామన్నగూడెంలో క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న చంద్రశేఖర్

భానుపురి : తెలంగాణ ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం ఏటీఓ శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు నాగిరెడ్డి సుదర్శన్ రెడ్డి, ట్రెజరర్ హమీద్ ఖాన్, సెక్రటరీ నాగేశ్వరరావు, నాయకులు జి. సోమయ్య, వీరయ్య, లచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్) : రిటైర్డ్ ఉద్యోగులు సమాజసేవలో భాగస్వాములు కావడం అభినందనీయమని, నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకొని జీవితంలో ఎదగాలని మండల తహసీల్దార్ సీహెచ్ క్రిష్ణయ్య అన్నారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర రిటైర్డ్ ఉద్యోగుల సంఘం డైరీని, క్యాలెండర్లను ఎస్‌ఐ కట్టా వెంకటరెడ్డితో కలిసి ఆవిష్కరించారు. అనంతరం మండల కేంద్రంలో సర్వసభ్య సమావేశం నిర్వహించి పలువురు సీనియర్ రిటైర్డ్ ఉద్యోగులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గణపారపు పుల్లయ్య, కార్యదర్శి పుప్పాల వెంకటయ్య, కోశాధికారి కారంపూడి వెంకటాచారి, జిల్లా అధ్యక్షుడు నాగారెడ్డి సుదర్శన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు తంగెళ్ల లక్ష్మీకాంతరెడ్డి, కొండేటి రవీందర్‌రెడ్డి, ఎస్‌కే అబ్దుల్లా, చిలుముల రాంరెడ్డి, కె.వీరసోమయ్య తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలం రామన్నగూడెంలోని కల్వరిప్రేమ ప్రార్థన మందిరంలో మంగళవారం నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పాస్టర్స్ అసోసియేషన్ నియోజకవర్గ చైర్మన్ కేలోతు చంద్రశేఖర్ మాట్లాడుతూ తమ చర్చి ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సంఘస్తులు వీరయ్య, సంసోను, సోమన్న, శ్రీకాంత్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



చివ్వెంలలో..

చివ్వెంల : తెలంగాణ యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) క్యాలెండర్‌ను ఆ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మండల పరిధిలోని కుడకుడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దురుసోజు శ్రీనివాసాచారి, ఎస్.శంకర్, జి.వరలక్ష్మి, కవిత, మెరిలా, రజిత, అనురాధ, ఉప్పలమ్మ, వెంకనర్సమ్మ, ప్రమీల, విజయలక్ష్మి, అన్నమ్మ, కోటయ్య, రంగారావు, ప్రతాప్ కుమార్, ఉప్పలాచారి, వెంకన్న, శ్రీధర్, బొల్లెద్దు వెంకన్న, సతీష్ పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక

మునగాల : మండలంలోని కృష్ణానగర్ గ్రామంలో మంగళవారం సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ గ్రామ నూతన కమిటీని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఆరె రామకృష్ణారెడ్డి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కొరివి రవి, ఉపాధ్యక్షుడిగా నూకబత్తిని చెన్నకేశవరావు, కార్యదర్శిగా గుండ్లపల్లి వెంకట్‌రెడ్డి, సహాయ కార్యదర్శిగా సురగాని వెంకట్రాములు, కోశాధికారిగా మాతంగి గుర్వయ్య, ఈసీ సభ్యులుగా నూకబత్తిని భిక్షం, పసుపురాల సత్యం, అమరోజు లింగయ్య, తిరుమల అంజయ్యను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా నాయకులు నరాల రుక్మారావు, లచ్చుమళ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.



నూతన కమిటీ సభ్యులు

బైరి నరేష్‌పై దాడి అమానుషం

నాగారం : మూఢ నమ్మకాల నిర్మూలన సంఘం ఆధ్వర్యంలో ములుగు జిల్లా, ఏటూరు నాగారంలో ఈనెల 1న నిర్వహించిన 'విజయ్ దివస్'లో పాల్గొనడానికి వెళ్లిన బైరి నరేష్‌పై మత తత్వవాదులు దాడి చేయడం హేయమైన చర్య అని మూఢ నమ్మకాల నిర్మూలన సంఘం మండల అధ్యక్షుడు మొగుళ్ల అశోక్ అన్నారు. మంగళవారం నాగారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సంఘాన్ని ఏర్పాటు చేసి సమాజంలో నెలకొన్న మూఢ నమ్మకాలను రూపుమాపడానికి కృషి చేస్తున్న బైరి నరేష్, అంబేద్కర్ వాదులపై మతతత్వవాదులు దాడి చేయడం అమానుషమన్నారు. దాడి చేసిన వారిపై పోలీసులు వెంటనే కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఆయన పాటు సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.

7న ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సమావేశం



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

తిరుమలగిరి : ఈ నెల 7వ తేదీన తిరుమలగిరిలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కమిటీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్షుడు సీహెచ్. సోమయ్య కోరారు. గురువారం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విస్తృత స్థాయి సమావేశానికి ఉపాధ్యాయ నేతలు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సోమయ్య, నర్సయ్య, వెంకన్న పాల్గొన్నారు.

ఆలయంలో అన్నదానం

కోదాడఅర్బన్ : కోదాడలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో అభయాంజనేస్వామి గుడి వద్ద మంగళవారం భక్తులకు అన్నదానం చేశారు. అంతకు ముందు ఆలయంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో దాతలు వెన్న సీతారాములు, కందిబండ నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, కొల్లు వీరయ్య, ఆలయ కమిటీ అధ్యక్షుడు జూకూరి అంజయ్య, ఆలయ కమిటీ కార్యదర్శి కోట తిరపయ్య, నిర్వాహకులు దేవరశెట్టి హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప సన్నిధానంలో నాగసాధువుల పూజలు

కోదాడరూరల్ : గత తొమ్మిదేళ్లుగా మాలధారులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని హరిద్వార్‌కు చెందిన నాగసాధువులు అన్నారు. మంగళవారం కోదాడ పట్టణ పరిధిలోని హుజూర్‌నగర్ రోడ్‌లో గల గాలి రమేష్‌నాయుడు అయ్యప్ప సన్నిధానంలో మాలధారులకు నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సన్నిధానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గాలి శ్రీనివాస్‌నాయుడు, బర్మావత్ సీతారాంసింగ్, గడ్డం సూర్యారెడ్డి, పట్టా నాగరాజు, రంగారావు, మాలధారులు పాల్గొన్నారు.